SANKAR FOUNDATION
EYE HOSPITAL
Committed to the Community



**అన్ని కంటి వ్యాధులకు స్పెషలిస్ట్‌లున్న కంటి ఆసుపత్రి**

# గ్లకోమా

**కంటిచూపు హరించే ఒక నిశ్శబ్ధ వ్యాధి**



## మీ చూపును కాపాడుకోండి!

### గ్లకోమా ఒక అంధత్వ కారణమైన నిశ్శబ్ద వ్యాధి

భారతదేశంలో సుమారు 11.3 మిలియన్ల మంది ఈ వ్యాధితో బాధపడుచున్నారు. వారిలో 1.6 మిలియన్ల మంది ఈ వ్యాధి వల్ల అంధులయ్యారు. ఈ వ్యాధి నిశ్శబ్ద వ్యాధి అవడం వల్ల, ఎటువంటి లక్షణాలు కనబడకపోవడం వలన వ్యాధిగ్రస్తులు మొదటిదశలో ఈ వ్యాదిని గుర్తించటం కష్టం.

### గ్లకోమా ఎందుకు వస్తుంది ?

కంటి ముందు భాగం నందు ఆక్వియస్ అనే ద్రవము సిలయరీ బాడీ నందు ఉత్పత్తి అయి కోణం నుండి నిష్క్రమిస్తుంది. ఈ కంటి రసం నిష్క్రమించే దారి మూసుకుపోయినప్పుడు కంటిలో ఒత్తిడి పెరిగిపోయి, కంటిలో ఉన్న సున్నితమైన నాడులు ఈ ఒత్తిడికి నలిగిపోతాయి. సూక్ష్మ రక్తనాళాలలోని రక్తం పిండేయటంతో సున్నిత అవయవాలకు రక్తం సరఫరా ఆగిపోయి, నాడీ మండలవ్యవస్థ క్షీణించి మరణిస్తుంది, తద్వారా అంధత్వం వస్తుంది. కంటిలో అవసరమైనదాని కన్నా ఎక్కువ ఒత్తిడి కలిగి ఉండటాన్ని గ్లకోమా లేక నీటికాసులు అంటారు.

### గ్లకోమా ఎవరికి వచ్చే అవకాశం ఉంది ?

- 40 సంవత్సరములవయస్సు దాటిన వారికి.
- గ్లకోమా వ్యాధిగ్రస్తులకుటుంబ సభ్యులకు (రక్త సంబంధీకులకు).
- రక్తపోటు (BP) మరియు మధుమేహ వ్యాధిగ్రస్తులకు (Sugar), కన్ను దెబ్బ తగిలిన వారికి.
- దళసరి అద్దములు వాడుతున్న వారికి (Minus Power)
- కంటిలోని ఒత్తిడి (IOP) ఎక్కువగా ఉన్న వారికి.